గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి [illegible]
ఆరు నెలలకు [illegible]
మూడు నెలలకు [illegible]
విడిగా [illegible]
అదివారం సంచిక [illegible]
మూడు నెలలకు కట్టిన [illegible]

గోలకొండ పత్రిక

Estd. 1926 102029 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఎ. Regd. No. [illegible]

వివాహములకు
ప్యూర్ సిల్క్ & బనారస్ చీరెలు
ఆర్. ఆర్. గోపాల్
వత్తర్‌గట్టి, హైదరాబాద్
SABA

సంపుటి [illegible] సంచిక: 130 | హైదరాబాదు శనివారం 21-5-1966 | [illegible] | 4 పేజీలు 7 పైసలు

స్వార్థంకోసం పాకిస్తాన్‌తో కుమ్మక్కు వైఖరి విరమించండి

ప్రపంచరాజ్యాలకు కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ విజ్ఞప్తి

భారత ముస్లింల దేశభక్తికి నిదర్శనం

ఇండో - పాక్ సంఘర్షణ మేనని

డా॥ సయ్యద్ మహమూద్ వివరణ

హైదరాబాద్, మే 21

భారత - పాకిస్తాన్ సంఘర్షణవల్ల ఇరుదేశాలకు నష్టము వాటిల్లినా ఒక ప్రయోజనము మాత్రము సిద్ధించిందనవచ్చు. భారత ముస్లింలపట్ల అమమాకాలకు ప్రకారము చేసినవారికి ప్రత్యక్షముగా భారత ముస్లింల దేశభక్తి తమ కుతూహలం నిరూపించినదని కేంద్ర మాజీ మంత్రి డా॥ సయ్యద్ మహమూద్ అన్నారు.

అఖిల భారత ముస్లిం మజ్లిస్-ఎ-ముషావరత్ ఆధ్వర్యంలో డా॥ సయ్యద్ మహమూద్ తన ప్రతిపక్షపక్షములో చేసిన ఉదయము నగరానికి చేరుకున్నారు. నగరములో ఆరోగ్య ముషావరత్ పరిశీలనలో వారు పాల్గొంటారు. ఇక్కడ ఆయన ప్రతిపక్ష నగరములోనూ ప్రతిభా గోష్ఠిలో ప్రసంగిస్తూ పైవిధి పాయం తెలియజేశారు.

భారతదేశ పునర్నిర్మాణానికి ప్రత్యేక సంపూర్ణ విశ్వాసముతో కృషి చేయవలసిన ముస్లిములు నుంచి అవకాశము లభించిందని డా॥ మహమూద్ ఉద్బోధించారు.

ముస్లిములు దేశములో ఉన్న జాతీయ సమైక్యతను కొనసాగించడానికి ముందడుగు వేయాలని ఆయన కోరారు.

భారత ప్రభుత్వము దేశ రక్షణ తప్పక మరింత అవసరమగు అనేక అంశాలు ముస్లిం పౌరులను నిర్మించి పదవి ఆయన విచారం వెలిబుచ్చారు.

జగపతి నగరం పంచాయతీ ఎన్నికలు

ఇండిపెండెంటు అభ్యర్థులకు మెజారిటీ

పత్రికా పాలు, మే 21

జగపతినగరం మేజరు పంచాయతీలో జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి మీహ్మదిపురం గ్రామాలలో 15 వార్డులకు ఈనెల 11 న ఎన్నికలు జరిగినవి. చిల్లంగి గ్రామములోగల నాలుగు వార్డులకు ఎన్నుకోబడిన గ్రామసంఘం కాలూకు అభ్యర్థులు కిర్లంపూడి గ్రామం కాలూకు పెద్దపదాల పోటీలేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన వార్డులకు కూడ పూర్తి మెజారిటీ రానిపక్షములో వీరే ఒక గ్రూపు వారిని సపోర్టుచేసే ఇండిపెండెంటు వారని అగ్రామానికి వచ్చునని తటస్థులుగా ఉండిపోయినారు.

మిగిలిన పదకొండు వార్డులలోను రెండువార్డులు మినహా తొమ్మిదివార్డులకు తీవ్రపోటీ జరిగింది. ఈ తొమ్మిది వార్డులలోను ఎక్కువ వార్డులలో ఇండిపెండెంటు అభ్యర్థులు విజయసాధించుకోగలిగారు.

కాపనపక్షులు శ్రీ ముదగడ వీరరాఘవరావు పార్టీకి చెందిన పిల్లుమ్మా, సహకారశాఖాధ్యక్షులు తి గ్రూపునకు ఒక పీటుమ్ము తటస్థవర్గమునకు నాలుగు పీట్లుమ్మా వచ్చినవి.

సర్పంచ్‌గా ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఎల్లపు వరప్రసాదరావు పత్రికీయముగ ఎన్నుకోబడినతరువాత ఉపసర్పంచ్‌గా ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ మోతుపల్లి జవార్దనరావుబాయుడు ఎన్నికయ్యారు.

రాష్ట్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యవర్గం

సభ్యులు నాయకులు శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రకటన

హైదరాబాదు, మే 21

రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకులుముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఈ దగువవారిని పార్టీ కార్యవర్గానికి నామినేట్ చేశారు:

ఉపనాయకులు-శ్రీ మీర్ అహ్మదలీ ఖాన్, శ్రీ కె. కోటిరెడ్డి, శ్రీ జి. గౌ రామస్వామి, కార్యదర్శులు-శ్రీ యం. ఆనందం, శ్రీ టి.వి. రాఘవులు, శ్రీ యమ్ లక్ష్మీకాంతరెడ్డి, కోశాధికారి-శ్రీ కె. సత్యనారాయణ, చీఫ్ విప్ శ్రీ యమ్.వి యస్.మల్లిరాజు, విప్‌లు: శ్రీ వి.వి. కౌదర, శ్రీ కాట్టం రాంమూర్తి, శ్రీ కె.రామచంద్రారెడ్డి పక్షనేతలుగా-శ్రీ యుతులు. టి. లక్ష్మీ నాయుడు (శ్రీకాకుళం), జి. వసుబ్బారావు (తూ.గో.దావరి) వి.వి. కృష్ణం రాజుబహద్దూర్ (తూ.గో.దావరి), యమ్. రామ్మోహన్ రావు (ప.గోదావరి) వి. వెంకటేశ్వరరావు (కృష్ణ), యమ్. శేషనాయకుడు (గుంటూరు) అళ్ళతోటయ్య (గుంటూరు) వి.వీరరాఘవరెడ్డి (నెల్లూరు) వి.వి.కొండయ్య (నెల్లూరు). కె.నంబ్య (చిత్తూరు) దెల్లరామ్ భూపాల్ రెడ్డి (కర్నూలు), శ్రీ మతి ఫయుజున్నిసా శ్రీ మతి మమిత దేవి (హైదరాబాదు), జి. రాజారాం, బాగ్ వాన్ తమ్మోర్ వార్ (నిజామాబాద్), వి పర్వతరెడ్డి (అదిలాబాద్). కె.వి. వారాయణరెడ్డి (కరీంనగర్). కె. లక్ష్మీ నర్సింహారావు (కరీంనగర్), జి. పల్లి శర్మారావు (వరంగల్). హిరాలాల్ మోరియా (ఖమ్మం).

బ్రిటన్‌లో భారతీయ పత్రికా రచయితల పర్యటన

లండన్, మే 20

బ్రిటన్‌లో సెలరోజులుపర్యటిస్తున్న నలుగురు భారతీయ ఆర్థిక పత్రికా సంపాదకులు లండన్లో వి కొత్త విశ్వవిద్యాలయాన్ని చూచారు. వారికి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎఫ్. కార్టర్ స్వాగతం చెప్పారు. నలుగురు భారతీయ పత్రికా సంపాదకులు పేర్లు శ్రీ ఓ ఆర్య, డాక్టరు బి.బి ఘోష్, డాక్టరు డి.జి పాడుకర్, కె. రంగాచారి.

హార్టికల్చర్ విభాగం ప్రొఫెసరుగా ఇటీవలనియమితులైన ఆచార్య కెమండ్ లారెన్స్‌ను భారతీయ పత్రికా సంపాదకులు లండన్లో విశ్వవిద్యాలయంలో కలుసుకున్నారు.

ఇతనికముందు వారు లేడెడ్ మోటార్ పరిశ్రమ శాలూకు కర్మాగారాన్ని భారతీయ పత్రికా సంపాదకులు తనస్థానీయర్ అధికారులతో ఒక రైలు శ్రీ ఎ ఇ కిర్కాల్స్ ఇతనకు పూర్వం మద్రాస్‌లో ఆర్థిక శాఖ లేడెడ్ మిషిన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

కాబూల్‌కు భారత ఉన్నతాధికార ప్రతినిధివర్గం

100 పడకల ఆసుపత్రి నిర్మాణ సన్నాహాల పరిశీలన కూడా

న్యూఢిల్లీ, మే 21

విదేశాంగశాఖ కార్యదర్శి అజీం హుస్సేన్ నాయకత్వాన ఉన్నతస్థాయి అధికారుల ప్రతినిధివర్గం వచ్చేవారం కాబూల్‌లో ఆఫ్‌గన్ అధికారులతో చర్చలు జరపడానికి నిర్ణయమైంది. ఇండియా-ఆఫ్‌గన్ స్థానాల మధ్య ఆర్థిక సాంకేతిక సహకారాన్ని కొనసాగించే నిమిత్తం ఈ చర్చలు ఉద్దేశించబడుతున్నాయి.

కాబూల్‌లో భారతీయ సహాయముతో వంద పడకలుగల ఆసుపత్రి నిర్మాణానికు తుదిసన్నాహాలు చేయడం కూడా ఈభారత ప్రతినిధివర్గం కార్యక్రమాంశమని తెలియజేస్తున్నది.

భారతీయ ఉన్నతాధికారుల ప్రతినిధివర్గంలో ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి ఎం.ఎస్. మదాన్, విద్యాశాఖ సంయుక్త సలహాదారు ఎల్. ఎస్. చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ ప్రత్యేకాధికారి కె.వి రావు విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ మతి ఆరోగ్యపరిశీలన డిప్యూటీ డైరెక్టరు జనరల్ డా॥ టి ఆర్. తివారి, వ్యవసాయార్థికవేత్త డా॥ ఎస్ ఇ. రాయ్ ఉన్నారు.

ఈ ప్రతినిధివర్గం ఆదివారం బాబు ఆయలుదేరి కాబూల్ వెళ్ళి వారము దినాల తరువాత తిరిగివస్తుంది.

....

వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు

వరంగల్, మే 20

వరంగల్ జిల్లాలోని 172 గ్రామ పంచాయితీలు 100 శాతం పన్నులు వసూలు చేశాయి, 9 పంచాయితీలు 90 శాతం నుండి 99 శాతం వరకు, 35 పంచాయితీలు 75 శాతంనుండి 89 శాతం వరకు 75 పంచాయితీలు 50 శాతం నుండి 74 శాతం వరకుపన్నులు వసూలు చేసినట్టు జిల్లా కలెక్టరు శ్రీ యం. ఎ. హాలీ చెప్పడినారు.

48 శాతం పంచాయితీలు 50 శాతం వరకు పన్నులు వసూలు చేశాయి.

జిల్లాలోని గ్రామ పంచాయితీలు మొత్తం పన్నులు వసూలు చేయడానికి జిల్లా పంచాయితీ అధికారి శ్రీ పెద్దబాబు కృషి చేస్తున్నారు

బ్రిటన్‌లో భారతీయ పత్రికా రచయితల పర్యటన

లండన్, మే 20

బ్రిటన్ కార్మికోద్యమ నాయకులూ, ప్రభుత్వ అధికారులనూ కలుసుకునే నిమిత్తం భారత జాతీయ ప్రెస్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వి. ప్రాసిడ్, భారత జాతీయ గని కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ శాంతిమెహతా లండన్‌కు వచ్చారు.

బ్రిటన్ కార్మికశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి షర్లీ విలియమ్స్ వారు వెల్లు వ్యవహారాల శాఖలో మంత్రి లార్డు బెన్ కిన్‌నూ ఈ భారత కార్మిక నాయకులు కలుసుకున్నారు.

ప్రెస్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లార్డు లొవిన్. ప్రెస్ యూనియన్ కాంగ్రెస్ అంతర్జాతీయ విభాగం అధ్యక్షులు శ్రీ ఎఫ్. హేడెను శ్రీ ప్రాసిడ్, శాంతిమెహతా కలుసుకుంటారు

జాన్ ఒకటవ తేదీన కృష్ణ కాలువలకు నీరు

వదలుతున్నట్లు శ్రీ నరసింహారావు ప్రకటన

హైదరాబాదు, మే 20

కృష్ణకాలువలకు నీటిని ఈ సంవత్సరం మూడు వారాలముందుగా వదలుతామని పాత్రికేయులు శ్రీ జి. యెం. నరసింహారావు చెప్పారు.

జనవరి ఒకటవ తేదీన కృష్ణకు వరదముందుగా రావటంచేత, శ్రీశైలం, నాగార్జునసాగరు ప్రాజెక్టులు నిండిపోయినవి. కాల్వలకు ముందుగా వదలనీరు గలిగినందుకు తమకుసంతోషంగా ఉందన్నారు.

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో తగినంత నీరు నిల్వయుండినది. అందు చేత జూన్ ఒకటవతేదీన కృష్ణకాలువలకు నీరు వదలుతామని శ్రీ రావు చెప్పారు.

ప్రజల ఐక్యతను భగ్నపరుపలేకవ్యక్తుల్ని హత్య చేసేపన్నాగాలకుపాకిస్తాన్ దిగుతున్నట్లుపివరణ

బొంబాయి, మే 20

భారతదేశంపట్ల దురాక్రమణ పన్నాగాలు పన్నుతున్న పాకిస్తానుతో కుమ్మక్కుగా వ్యవహరించే విధానాన్ని విడనాడవలసిందిగా జమ్మూ కాశ్మీరు ముఖ్యమంత్రి జి.ఎం.సాదిక్ నేడు ప్రపంచ రాజ్యాలకు విజ్ఞప్తిచేశారు. ఆందరికీ నిజమేమిటో తెలుసు. అయినా పాకిస్తానుకు తాళం వెస్తున్నారంటే అందువల్ల ఆయా దేశాలకు లాభం ఉండడమే కారణం. భారతదేశంపై ఒత్తిడి తేవడానికే వారలా ప్రవర్తిస్తున్నారు అని సాదిక్ స్పష్టపరిచారు.

పాకిస్తాన్ ముప్పుందు తన వద్దనున్నట్లే పాకిస్థాన్లను ప్రగాఢంగా కుదురుచిన చిరకాల శాంతిస్థాపన జరుగుతుందని ఆశించి పాకిస్తాన్ ఎన్నిసార్లు దురాక్రమణ జరిపినా భారత ప్రభుత్వం ఎంతో సహనం వహించింది. ఆ విషయము తరతరానికి సిద్ధమైన విస్పష్ట విషయమేనని సాదిక్ అన్నాడు. పాకిస్తాన్ ఏమిచేసిన భారత ప్రభుత్వం తన సహనాన్ని వైఖరినీ కొనసాగించాలనే తాను వ్యక్తిగతముగా భావించినప్పటికీ ప్రజాభిప్రాయ ప్రభుత్వం ఏదైనప్పటికీ ఎల్లకాలమూ ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం కాకుండా ఉండజాలదని సాదిక్ ప్రపంచ రాజ్యాలకు హెచ్చరిక చేశారు.

భారతదేశం శాంతిస్థాపనకే కంకణం కట్టుకొన్నప్పటికీ దురాక్రమణదారుకు ఒక్క అంగుళం భూభాగమైనా దక్కనీయమన్న కఠినధాన్ని పాటించి తీరుతానని ఇతరసమస్యల పట్ల ఎన్నిక్షేదాలున్నా యీ విషయపాలనలో ఐక్యతకు లోనం ఉండలేదని సాదిక్ ప్రకటించగా హర్షధ్వానాలు మిన్నంటాయి.

ఇటీవల తనపై జరిగిన హత్యాయత్నపు ప్రయోగాన్ని గురించి ప్రస్తావించి సాదిక్ శ్వేతవిషంభావనలో కిక్కించడానికి 18 సంవత్సరాలుగా పాకిస్తాన్ కాచిస్తున్న కృషిలో ఇదొక భాగమన్నాడు. 1947లో జరిగిన దురాక్రమణకాదు, 1948లో జరిగిన దురాక్రమణకాదు, కాశ్మీర్‌లో శాంతిని భగ్నపరచడానికి అప్పుడప్పుడు నిర్వహించబడిన దాడులు కావచ్చు అన్నటిని కాశ్మీర్ ప్రజలు ఎదుర్కొని పాకిస్తాన్‌ను పరాజితం చేశారు అని సాదిక్ ప్రకటించారు.

భారత దేశ మహనీయహిత లౌకిక ప్రజా రాజ్య విధానానికి కాశ్మీర్ చిహ్నమని శ్రీ సాదిక్ అన్నాడు. ఇటీవలి చరిత్రలో ఎన్నడూ గాని, ఇండో-పాక్ సంఘర్షణల కాలంలోగాని కాశ్మీర్‌లో హిందూ ముస్లిం సమైక్యతకు భంగం వాటిల్లకోవడము గమనించవలసిన గమనీయ విషయమన్నారు-కాశ్మీర్‌లో సామాజిక, ఆర్థిక, మత సమస్యల ప్రభావంతో భగ్నపరుపజూచి విఫలమైన పాకిస్తాన్ ఇక దారితోచక తనవంటివారిని హత్యచేయ ప్రయత్నించడం ద్వారా శాంతి సామరస్యాలకు విఘాతం కల్పించాలన్నదని సాదిక్ అన్నాడు.

....

ప్రతిపక్షాలకు 50 మాత్రమే

రాబోయే ఎన్నికల ఫలితాలపై శ్రీ నీలం సంజీవరెడ్డి జోస్యం

హైదరాబాదు, మే 20

వాల్గవ ప్రజాసంఘాలకు భారత కాంగ్రెస్ రాజ్యాలకు ని 21 లక్షలటన్నులకు నుండి 81 లక్షటన్నులకు పెంచుతామని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి చెప్పారు.

పీసుతిరుపతినుండి ఇన్పుటకి వారులో వచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు ఘన విజయం సాధించుటకు అపార అవకాశాలున్నాయని శ్రీ రెడ్డి చెప్పారు.

ఆంధ్రలో ఎక్కువ కమ్యూనిస్టుపార్టీ తన చెప్పదగిన ప్రతిపక్షపార్టీ లేదని చెబుతూ, అదీ విడిపోయి పైరుభావాలతో విడిపోయి ఉన్నదన్నారు మొత్తము శాసనసభలో ఉపస్థానాలలో ప్రతిపక్ష పార్టీలకు 50 సీట్లువస్తే అదిచాలదన్నట్లు చెప్పవన్నని శ్రీ సంజీవ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యటన

హైదరాబాదు, మే 20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జెనప్ మెట్ మీకువర్ శ్రీ కె.ఎస్ అనంతరామన్, మే 22న తేదీన హైదరాబాదు నుంచి కాకినాడలో ఏలూరు వెళ్ళుతారు అచ్చట ఆయన ప్రాథమిక కార్యక్రమం, పంచాయతీ రాజ్, కొల్లేరు పరిష్కారంలో దేవల అభివృద్ధి తదితర విషయాలపై ఆయా అధికారులతోనూ, కలెక్టరుతోనూ చర్చలు జరుపుతారు. మర్నాడుపామర్లకోటలో గ్రామ పేదికల శిథిలతొలగింపు, వ్యవసాయ కేంద్రం మొదలయినవాటిని సందర్శిస్తారు. తరువాత సింహాచలం వెళ్తారు.

మే 24వ తేదీన ఆయన ఆరకు వెళ్తారు. మర్నాడు కాఫీతోటలూ, శ్రీంగవరపుకోట, అరకులలో పిటయిలు కార్పొరేషను స్టోర్సునూ సందర్శిస్తారు. పిమ్మట పార్వతీపురం వెళ్తారు మే 26వ తేదీన కాకినాడలో పంచాయతీరాజ్ పనిమేళములో పాల్గొంటారు. మర్నాడు విశాఖపట్నంలో కొన్ని ప్రదేశాలను సందర్శిస్తారు. మే 29న విజయవాడకు చేరుకుంటారు. ఇప్పుడు ఇటీవల పంతవించిన అగ్నిప్రమాదాలకు గురయిన ప్రదేశాలను సందర్శించి అదేరోజు రాత్రి రాజధానికి చేరుకుంటారు.

బ్రిటన్‌లో భారత కార్మిక నాయకుల పర్యటన

లండన్, మే 20

బ్రిటన్ కార్మికోద్యమ నాయకులూ, ప్రభుత్వ అధికారులనూ కలుసుకునే నిమిత్తం భారత జాతీయ ప్రెస్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వి. ప్రాసిడ్, భారత జాతీయ గని కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ శాంతిమెహతా లండన్‌కు వచ్చారు.

బ్రిటన్ కార్మికశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి షర్లీ విలియమ్స్ వారు వెల్లు వ్యవహారాల శాఖలో మంత్రి లార్డు బెన్ కిన్‌నూ ఈ భారత కార్మిక నాయకులు కలుసుకున్నారు.

ప్రెస్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లార్డు లొవిన్. ప్రెస్ యూనియన్ కాంగ్రెస్ అంతర్జాతీయ విభాగం అధ్యక్షులు శ్రీ ఎఫ్. హేడెను శ్రీ ప్రాసిడ్, శాంతిమెహతా కలుసుకుంటారు

బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్‌పై మహిళలదాడి

బొంబాయి, మే 20

బొంబాయిలో ఇటీవల మున్సిపలు కార్పొరేషన్ వారు కొన్ని ప్రాంతాలలో గుడిసెలను తొలగించడమువల్ల నిర్వాసితులయిన 59 మంది మహిళలు తమలో పసిపాపలను ఎత్తుకొని కార్పొరేషన్ కార్యాలయంపై దాడి చేశారు ఉద్యోగులను తెగ్గకేయకుండా వారి పిల్లలలో 2 గంటలపాటు తిష్టవేసి తమ నిరసన తెలిపారు. రాత్రికూడా అక్కడే ఆమహిళలుండిపోతారేమోనని అధికారులకు భయం వేసింది.

పరిస్థితియాలోచించి పోలీసు అధికారులు 2 గంటల తర్వాత మహిళా పోలీసులను పిలిపించి, యెలాగోకష్టపడి ఆ మహిళలను అక్కడనుండి తరలించి వేయగలిగారు

ఆతర్వాత 59 మంది మహిళలపై కార్యాలయంలోకి చట్టవిరుద్ధముగా ప్రవేశించినందుకు పోలీసులు కాగ్నిజిబుల్ కేసులు చేశారు.

పాపకుద్దరం దృష్ట్యా గుడిసెలను తొలగిస్తున్నామని ఒకవైపు కోర్టు కేసు నోటీసులు ఇచ్చామని కార్పొరేషన్ ప్రతినిధులు చెప్పారు.

శ్రీ ఆంధ్రరత్న జయంతి

అమలాపురం, మే 20

శ్రీ సుమ్మడిదల వెంకట సుబ్బారావు ఇలా ప్రకటించారు:

"శ్రీ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి 77వ జయంతి యీనెల 24వ తేదీ (శ్రీ ప్రక్షుద్ధవదిని) మంగళవారం నాడు జరుపవలసియున్నది. గత సంవత్సరము చీరాలలో ఆంధ్ర రత్న విగ్రహప్రతిష్ఠ జరుగుటయు తర్వాత రామనగరులో యానాది "కటీరము" పక్క కంకుస్థాపన జరుగనున్న యీ సమయమున ఆంధ్రమహాజనులు యీ జయంతి ఉత్సవములు ఊరూర విడిగ జరిపించుట యుక్తము దేశభక్తులూ, గూడ, కరువులు కాటకములు, అరిష్టములు ఎదుర్కొనవలసిన యీ సమయమున ఆంధ్ర రత్నము యొక్క ఆస్తిత్వ, అన్నదానము, రామదండు, గోష్ఠిమున్నగు ఆశయములు సర్వదా ఆదరణీయములని మనము మరవకూడదు."

....

లెనిన్‌గ్రాడ్ హెర్మిటేజ్ ప్రదర్శనశాలకు భారత కళాఖండాలు

మాస్కో, మే 20

కొన్ని భారతీయ కళాఖండాలను మాస్కోలోని భారత రాయబారి లెనిన్‌గ్రాడ్ హెర్మిటేజ్ ప్రదర్శనశాలకు బహూకరించారు.

కళాఖండాలలో రాతి, కంచు శిల్పాలూ వాస్తుపటములూ, చిత్రాలు ఉన్నాయి.

ఈ ప్రదర్శనశాలకు కొన్ని భారతీయ కళాఖండాలను బహూకరించాలన్న శ్రీ లాల్ బహదూర్ కోరికననుసరించి ఈ బహూకరణ జరిగింది.

తెలంగాణకు 10 మెగావాట్ల విద్యుత్తు కొరత

రామగుండం థర్మల్ కేంద్రంలో బాయిలర్ చెడిపోయినందున

హైదరాబాదు, మే 20

గోట్టాలు పేలిపోయినకారణంగా ఇటీవలగా పనిచేయడం ప్రారంభించిన రామగుండం థర్మల్ స్టేషన్ బాయిలర్ చెడిపోయింది. కాగా తెలంగాణా ప్రాంతంలో 10 మెగావాట్ల విద్యుత్తు కొరత ఏర్పడుతున్నది.

తెలంగాణలో ఏర్పడిన ఈలోటును తీర్చడానికి తుంగభద్ర జలాశయపు విద్యుత్కేంద్రంతో వెల్లూరు థర్మల్ స్టేషన్ నుండి విద్యుత్తును సప్లయి చేయడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

అస్సాం సరిహద్దుల్లో మనడజాలపై తూర్పు పాకిస్తాన్ కాల్పులు

—తిరిగి కొన్నాళ్లుగా కవ్వింపుచర్యలు

షిల్లాంగ్, మే 21

కాచార్ జిల్లాలోని గోవిందపూరు ప్రాంతంలో మే 17వ తేదీ ఉదయం తూర్పు పాకిస్తాన్ పోలీసు దళము వారు ఒక భారతీయ సరిహద్దు కాలువ బ్రిడ్జి మీద కాల్పులుజరిపినట్లు పేర్కొంటూ అందిన అధికార వార్తల ద్వారా తెలియవచ్చింది.

తూర్పు పాకిస్తాన్ పోలీసు దళము వారు భారతీయ సరిహద్దులదాటి ఈ ప్రాంతంలోకి చొచ్చుకువచ్చారని కూడా తెలుస్తున్నది. ఈ సర్వ కాపెక్షంట్ ప్రకటనకు పోరామైన ఉల్లంఘనకుని ఈ వార్తలు తెలుపుతున్నాయి

కాస్తేటి ప్రకటన వెలువడిన అనంతర పాకిస్తాని దళాలు తమంత కాముగా ఎట్టి సంఘటనా లేకుండానే అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో భారత భూదళ దళం మీద కాల్పులు జరపడం ఇదే ప్రథమం.

తూర్పు పాకిస్తాన్ పైనికులకాల్పులకు భారత భూదళ దళంవారు తిరుగు జవాబు ఇచ్చారు. అక్కడ జరుగుతున్న పోరు కాల్పులు జరిపి తూర్పుపాకిస్తాన్ పైనికులను వారి ప్రాంతంలో తరిమివేశారు.

భారత భూదళ దళంలో ఎవరికీ యెట్టి నష్టమూ కలుగలేదు.

మే 16వ తేదీన కూడా పాయుధ తూర్పు పాకిస్తాని పైనికులు సరిహద్దులదాటి గోవిందపూర్‌లోకి ప్రవేశించి తమ తూములను దుకుపుకుంటున్న ఆక్కడి భారతీయ రైతులను తొలగించడం ప్రారంభించారు. తరువాత కొంతసేపటికి వారే తిరిగి తమ భూభాగంలోకి వెళ్ళిపోయారట.

ఈ కవ్వింపు సంఘటనలు స్థానిక అధికారులకు అందోళనకల్పించాయి-స్థానిక అధికారులు ఈ సంఘటనలను గురించి ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు- ఇండో-పాక్ సరిహద్దులలోని ఈ పరిణామాలు యెప్పటికప్పుడు కేంద్రానికి తెలుపబడుతున్నాయి-

తూర్పు పాకిస్తాన్ పైనికులే కాకుండా ఈనెలలో అనేకపర్యాయాలు సాయుధ పాకిస్తాని పౌరులే గోవిందపూర్ ప్రాంతంలోకి చొచ్చుకువచ్చారు అక్కడి రైతాంగాన్ని తెరిచిన అక్కడి భూమి పాకిస్తాన్‌లోనిదేనని వారు కొంతసేపు అల్లరి జరిపారు.

కిందటి మాసంలో కూడా అనేక పర్యాయాలు తూర్పు పాకిస్తాన్ పైనికుల మద్దతుతో పాకిస్తాని పౌరులు భారత భూభాగంలోకి ప్రవేశించి కొందరు భారత పౌరులను, కొన్ని పశువులను ఎత్తుకుపోయారని దోపిడీలు జరిపారని కూడా తెలుస్తున్నది- ఈ సంఘటనలు కాచార్, గారోకొండలు అస్సాంలో జైంతియా కొండలు జిల్లాలలో సంభవించాయి-

సరిహద్దుల వెంబడి భారతభూదళాలు ఆపోరాటులు ఇప్పుడు అప్రమత్తంగా కావలి ఉంటున్నట్లు కూడా వార్తలు చేరాయి-

---

లోక్. మే 20

గతవారాంతంలో విధోరఘర్ జిల్లాలోని కిపూలేఖుపద్ద పైనాపార్డరు మనభూభాగంలో ప్రవేశించినట్లు గస్తీ పైనికులు తెలిపారు.

తరువాత తమతమతావే వెనుదిరిగిపోయినట్లు వార్తలందాయి

మైదానులో పోలీసు వారి వేతనాల హెచ్చింపు

జూన్ 1నుండి కొత్తస్కేళ్ళు అమలు

మద్రాసు మే 20

మద్రాసురాష్ట్రంలో పోలీస్ హెడ్ కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్ళ వేతనాల స్కేళ్ళను హెచ్చించ నిర్ణయించినట్లు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు విశేషంగా తెలియజేశారు.

ఈ కొత్త స్కేళ్లు జూన్ 1 నుండి అమల్లోకి వస్తాయి

ప్రస్తుతం గా స్కేళ్లు ఇలా హెడ్ కానిస్టేబిల్- 85 2-105, కానిస్టేబిల్ 65-1-70-2-90. వీటిని కొన్ని రూపాయలకొద్దీ పెంచడం ఎక్కువవుతుంది. ఇందువల్ల మద్రాస్ ప్రభుత్వానికి వెయ్యిన్నర అదనముగా 16 లక్షలు వ్యయమౌతుంది.

పరిపాలనా సంస్కరణలు

పరిశీలక సంఘం తొలిసమావేశం

న్యూఢిల్లీ, మే 20

పరిపాలనా వ్యవహారాల సంస్కరణ సంఘం అన్ని స్థాయిలలోని ప్రభుత్వ యంత్రాంగాలను పరిశీలించడానికి వెలువరించిన ప్రత్యేక సంఘం తొలి సమావేశం నిన్న జరిగింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. ఆర్. మోరార్జీ ఈ సంఘానికి అధ్యక్షుడు. పార్లమెంటు సభ్యులు శ్రీమతి కాంతా ముఖర్జీ, శ్రీ చంద్రశేఖర్ యం. పి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మిమెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఇ. పి. దర్బ్యాల్ డిల్లీప్రభుత్వ పరిపాలనా రచనా సంఘం అదనపు కార్యదర్శి డాక్టర్ యస్. ఆర్. సేన్ పరిపాలనా రచనా సంఘం కార్యదర్శి హోదా నిర్వహిస్తున్నారు శ్రీ యం. ఆర్. యాదాన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ డైరెక్టరు డా॥ ఆర్.కె వర్మాలి, ఇతర సభ్యులు ఈ సంఘం సభ్యులు పరిపాలనా సంస్కరణల సంఘాధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయిని కలుసుకుని చర్చలు జరిపారు.

హోటళ్లవారి కోటాలు

ప్రభుత్వ వివరణ ప్రకటన

హైదరాబాదు, మే 20

మిలాయి తర్కులసంఘం, భారత హోటల్ యజమానుల సంఘం, హైదరాబాదు హోటల్ కీపర్లసంఘం, కీర్తిపాల్ అసోసియేషన్ మున్నగు సంఘాలలోని సభ్యులందరకూ ప్రభుత్వం ఒక ప్రకటనద్వారా తమ తమ దినసరి కోటాలు ఈనెలాఖరులోగా అనిసెంట్ రోడ్ సివిల్ ఆఫీసర్లకు ప్రాసి స్థిరపరుచుకోవాల్సిందిగా తెలియజేస్తున్నది.

సంఘాలపేరిట కాకుండా తమ కోటాలు జూన్ నుండి ఇవ్వబడవని ఈ ప్రకటనలో స్పష్టం చేయబడింది-

వివాహములకు క్రొత్త సరుకులు
N.N CLOTH MERCHANT
నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్: 41907

14వ సంయుక్త వారం

అత్యద్భుతమైన అసమానమైన చిత్రం

విజన్ ప్రొడక్షన్స్ సమర్పణ

సూరజ్

(కన్నడం)

తారాగణం: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అతిథి, ముంతాజ్, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్-జైకిషన్

జమ్‌ఖండ్ మహల్

(కరీంనగర్), హైదరాబాద్

మినర్వా-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు అశోక్ రీగల్

విజయవాడ లాలూర్

తదుపరి మూర్పు:

రీగల్-బారంగాబాద్

లక్ష్మి- గుల్బర్గా

అశోక్ పిక్చర్స్ అండ్ కంపెనీ, లిమిటెడ్

నేటి రాత్రి

అన్నపూర్ణా వారి

అన్నపూర్ణ

రీగల్- హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

అంజలి

ఆనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్: 74815

ప్రతిరోజు ఉ॥ 10-30 గం॥

పల్లెటూరి పిల్ల

(కొత్త కాపీ)

(తెలుగు)

శ్రీ ఎస్. టి. రామారావు అండ్ బి. వాగేశ్వరరావు.

రేట్లు: 50 పై., రు. 1/-. రు. 1-40 మరియు 1-80

చాంద్రమాన పరాభవ సం॥ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి
వ॥ 3-51 రోహిణి రా॥ 11-9
వర 3-11 మో॥ 4-46 వరకు
పునః తెల్ల 4-37 నుంచి
తిథి ద్వయం + 2 చంద్రదర్శనం
(శాలివాహనశకము: 3.-2.1888)
21-5-1966 శనివారము

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

21 మే 1966 శనివారం

శ్రీమతి ఇందిర వందరోజుల పాలన

—(శ)—

భారత ఉపఖండంలో ఒక మహా పటవృక్షం కూలిన తర్వాత దేశం ఛిన్నాభిన్నమై అల్లకల్లోలానికి దారితీయగలదని విదేశీయులు కలలు కన్నారు. ఆ పటవృక్షం శ్రీనెహూ. ఆయన తర్వాత ఎవరు దేశానికి దిక్కు? అనే ప్రశ్నకు సమాధానం ఆయన ప్రజలను విడిచి వెళ్ళిన తర్వాత అందరికి అనుభవరీత్యా అవగతమైన అంశం.

సర్వతోముఖ ప్రతిభగల నెహూ సమక్షంలో రాజకీయ నాయకులు ముఖాముఖి ఎన్నడూ విమర్శించలేదు. నెహూ లోపాలు ఆయన మహోన్నతం వెనుకవున్న నీడలో దాగిపోయాయి.

ఆ తర్వాత వెంటనే వామన కాయుడు శ్రీ శాస్త్రి కార్యభారాన్ని నిర్వహించేసరికి కాంగ్రెస్‌లోని కొన్ని క్లిక్కులు విండికేట్‌గా ఏర్పడి ఆయనకు అవాంతరాలు కలిగించడానికి సతతం యత్నించారు. అయినా ఆ యన ఆ అవాంతరాలను మేరునగధీరుడి చిరునవ్వుతో ఎదుర్కొని నిలదొక్కుకున్నారు యుద్ధశాల ప్రధానిగా కూడా తన శక్తిని నిరూపించుకొని ప్రజల అండను మహోదండంగా వినియోగించారు.

ప్రజల దురదృష్టవశాత్తు శ్రీ శాస్త్రి కూడా లేకుండా పోయారు. అప్పుడు శ్రీశాస్త్రి వారసురాలుగా భారత రాజకీయ రంగంలోనే కాకుండా పరిపాలనా వ్యవస్థకు అధినేతగా శ్రీమతి ఇందిరాగాంధి అధికార స్వీకారం చేశారు. దేశం హర్షించింది. కొన్ని వర్గాలు సంశయాలు వెల్లడించాయి. మరికొన్ని సంకుచిత వర్గాలు మహిళ అనే చిన్న చూపుతో అవకతవకగా వ్యాఖ్యానాలు చేశాయి.

ఏమైనా శ్రీమతి ఇందిరా భారత ప్రధానిమంత్రిగా కార్యభారాన్ని నిర్వహించి ఈనాటికి వందరోజులు గడచిపోయాయి. ఈలోగా ఆమె రెండు పత్రికా గోష్ఠులు జరిపారు. మొదటి పత్రికా గోష్ఠివల్ల రాజకీయ పరిశీలకులలో చాలా అనుమానాలు మిగిలిపోయాయి. మొన్నటి రెడో పత్రికా గోష్ఠిలో ప్రధాని దృష్టి కొంతవరకు సుస్పష్టంగా బహిర్గతమైనది.

దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి ఆమె ప్రభుత్వ విధానాన్ని స్పష్టీకరించారు. ప్రధానముగా భారత-అమెరికన్ విద్యాసంస్థ గురించి విడమర్చిచెప్పడం ముదావహం. ఈ ఫౌండేషన్ ద్వారా అమెరికన్ విద్యావేత్తలు గూఢచారులుగా భారతదేశంలోకి ప్రవేశించి వివిధ రంగాలలో అమెరికన్ ప్రభావాన్ని చొప్పించడానికి ప్రయత్నాలు చేయవచ్చునని పత్రికలవారు ఇటీవల లోకసభలో ఆందోళన వెలిబుచ్చారు.

అమెరికన్ గూఢచారులకు ఆ సంస్థ ఆలవాలం కాకుండా వుంటుందని విద్యామంత్రి శ్రీ చాగ్లా కూడా హామీ ఇచ్చారు. ఇప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిర ప్రకటించినట్లు ఈ సంస్థ ఆశయాలు కొన్ని మన దేశానికి అనువుగాలేవని, వాటిలో మార్పులుచేసి మన అవసరాల కనుగుణముగా వినియోగించుకోడానికి అవకాశం వుండగలదని తెలుస్తున్నది. వారు విద్యావేత్తలతో - ఇతర ప్రముఖులతో ఈ విషయమై సంప్రదింపులు జరపడం హర్షనీయం.

దేశంలో దుర్భిక్షం పల్లె కొన్ని ప్రాంతాలలో ఏర్పడిన హృదయ విదారకమైన పరిస్థితులు దుర్భరంగా వున్నాయి. ఒరిస్సాలో ఆకలిచావులు సంభవించడం మన ప్రజాస్వామ్యానికే తీరనిమచ్చ. అక్కడి రాష్ట్ర పాలకులు ఆ తీవ్ర పరిస్థితులను వెంటనే గమనించి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇటీవల ప్రధాని ఆ ప్రాంతాలలో పర్యటించి ప్రత్యక్షంగా చూచిన తర్వాత కొంత మార్పు వచ్చింది.

ప్రజలు ఆందోళన జరిపి, నినాదాలు లేవదీసి, మొరోర్ అని కేకలువేసిన తర్వాత కాని ప్రభుత్వ అధికారుల దృష్టి, మంత్రుల ధ్యాస ప్రజల సమస్యలవైపు మళ్ళడం వెంటనే ఆగిపోతే కష్ట సాధ్యాస్వామ్యానికి అర్థం వుండదు.

ఈ అంశాన్ని కాంగ్రెసు పాలకులు విస్మరించకుండా వున్నంతవరకు, ప్రజావసరాలను ఎప్పటికప్పుడు తీరుస్తున్నంతవరకు ప్రతిపక్షం సాపాత్రులు కాగలరు.

శ్రీమతి ఇందిరా గాంధి వందరోజుల పాలనపై మన పత్రికలకంటే ముందుగానే విదేశపత్రికలు కొన్నిలోపాలను ఎత్తిచూపుతున్నాయి.

శ్రీమతి ఇందిర క్లిష్టపరిస్థితులలో ప్రధాని కావడం కొంతవరకు ఆమె భారాన్ని మిగతా ప్రధానులకంటే అధికమే చేశాయి. కాని శ్రీకామరాజ్ బలంలేకుండా వుంటే సాధ్యం కాకపోయేదనికూడా వ్యాఖ్యానాలు వున్నాయి. శ్రీమతి గాంధి ముఖ్యమంత్రుల పట్టుదలకు లొంగిపోతున్నారనే మరొక విమర్శ. దీనికి నిదర్శనము ఆమె గత మాసము ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశములో దేశరక్షణ చట్టాన్ని ఇప్పుడే రద్దు చేయవద్దనే ముఖ్యమంత్రుల పట్టుదలకు అంగీకరించడము అన్ని వర్గాల నుండి ఈ చట్టం దుర్వినియోగముపై వచ్చిన విమర్శలను సరకు చేయకుండా ముఖ్యమంత్రుల అభిప్రాయాలకే విలువఇవ్వడము భావ్యము కాదు.

నెహూ అంతటి వాడు తడిగా తన జీవితకాలములో ఆమెకు ఇచ్చిన శిక్షణ సాకల్యముగా ఆమె సద్వినియోగము చేసుకోవడములేదనే విమర్శ కూడా వున్నది

అమెరికన్ ప్రభుత్వం విధిస్తున్న షరతులకుకూడా లొంగిపోయినట్టు ఆమె అమెరికా నుండి తిరిగి వచ్చిన తరువాత వెల్లడయిన అంశాలు తెలుపుతున్నాయి.

ప్రస్తుతం శ్రీమతి ఇందిర తమ ప్రతిభాశక్తులను నిరూపించుకోడానికి పరిస్థితులను సానుకూలం చేసికొని ఆ దిశగా పయనిస్తున్నారు. ఆమె ప్రధాని పదవిని అలంకరించి వంద రోజులు గడచిపోయినా ఆమె ప్రతిభ ఇంకా పరిపక్వం కాలేదు. ఆమె ప్రతిభ పరిపక్వం కావడానికి ఇంకా కొంత కాలం పట్టవచ్చు. ఆమె ప్రతిభ పరిపక్వం కావడానికి ఆమె ఎదుర్కొంటున్న సమస్యలు ఆటంకాలు కలిగించగలవు. ఆమె ప్రతిభ పరిపక్వం కావడానికి ఆమె ఎదుర్కొంటున్న సమస్యలు ఆటంకాలు కలిగించగలవు. ఆమె ప్రతిభ పరిపక్వం కావడానికి ఆమె ఎదుర్కొంటున్న సమస్యలు ఆటంకాలు కలిగించగలవు.

భారతీయులను విడదీసిన "కాశ్మీర్ గోడ"

న్యూఢిల్లీ, మే 19

మన సైనికులు ఉపసంహరించిన నాటినుంచీ ఆక్రమిత కాశ్మీరులో పరిస్థితులు విషమించాయి. ప్రజల కడగండ్లు లావయ్యాయి. (గత సంవత్సరము భారత్—పాక్‌లమధ్య జరిగిన సాయుధ పోరాటంలో మన సైనికులు ఆక్రమిత కాశ్మీరులోని కొంత భాగాన్ని వశపర్చుకోవటము తాష్కెంట్ ఒప్పందము మూలముగా ఆప్రాంతాల నుండి వైదొలగటం పాఠకులకు విదితమే).

పాయుధ పోరాట కాలంలో పాక్ దుండగుల పీచమణచటంలో భారత సేనలకు అండగా నిలవారు హోతీపీర్ ప్రజానీకం; అవాడు వారితోటి సంబరమే అయింది. అంతవరకూ పాకిస్తాన్ అక్రమిత ప్రాంతంలో చెప్పరాని బాధల్ని పొందినవారికి భారత సైనికులను చూడగానే మళ్ళీ తమ మాతృదేశాన్ని చేరుకున్నంత ఆనందమైంది. ఆ ఆనందంతో కూడిన దేశభక్తి వీరావేశాన్ని పెంచింది. ప్రతిఒక్కరూ ఒక సైనికుడయి నిలిచి వైరిమూకలకు గుణపాఠం చెప్పారు విజయముతో ఉప్పొంగిపోయారు కాని ఆ ఆనందం తుదిశ్వాసే అయింది. తాష్కెంట్ ఒప్పందం కారణముగా భారత సేనలు ఉపసంహరించబడటంతో మళ్ళీ కష్టాలు ప్రారంభమయ్యాయి. స్వర్గం నుంచి నరకంలో పడిపోయినట్లే అయింది. తమ పుట్టినగడ్డ స్వర్గమని కొనియాడ ఇట్టి తనపోతుగడ్డ పరుల అధికారంలో తమకు నరకమే అయింది.

పూర్వంఉన్న ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని పాకిస్తాన్ సంపూర్ణముగా మార్చివేసింది. పదవులలోనం, సంపదలలోనం పాకిస్తాన్ అడుగులకు మడుగులొత్తిన ఆజాద్ కాశ్మీర్‌లోని కొందరు పాకిస్తాన్ దుర్మార్గాన్ని సహించలేకపోవటము ప్రజల్ని వారు హింసించే తీరును దుయ్యబట్టి ప్రతిఘటించటం ఇందుకు కారణం. ప్రస్తుతం ఆజాద్ కాశ్మీర్ అంతా పాకిస్తాన్ అధికారులే ఆజాద్ కాశ్మీర్ పాలన ప్రస్తుతం వారి చేతుల మీదుగానే సాగుతున్నది. ఆజాద్ కాశ్మీర్‌లో దుర్భర జీవనం ఏర్పడింది. అయితే అధికారుల కొచ్చిన నష్టమేముంది; బాధపడేది ప్రజలేగా రోజు రోజుకు ఈ ప్రాంతంలో పాకిస్తాన్ సైనిక స్థావరాల్ని అధికం చేస్తున్నది. చూడబోతే ఆజాద్ కాశ్మీర్ అనాపాక్ సైన్యాలకు నిలయమయ్యేటట్లు ఉంది.

అక్రమిత ప్రాంతంలోని ప్రజలు పాక్ అధికారుల అమానుషానికి గురవకుండా కాపాడ వలసినవారు కాయకులు కృషిచేస్తున్నారు. కాని మధ్యను విరుద్ధ శక్తి వారికి పెద్దఅడ్డుగోడై నిలచింది. జనవరి 1,1949న అమలులో కొచ్చిన కిర్యుద్ధ శేషరేఖ గొడవలకు తండ్రుల్నించి పిల్లలను, భార్యల్నుంచి భర్తలను బంధువులనుంచి బంధువులను, మిత్రుల్నించి మిత్రులను విడదీసింది సుమారు లక్ష కుటుంబాలు ఈ విధంగా తమ సోదరులకు, మిత్రులకు, అత్మబంధువులకు దూరమయ్యాయి. భారతీయుల్నించి భారతీయుల్ని విడదీసిన ఈ శేషరేఖ కాశ్మీర్ లోయలో ప్రవేశించకూడదని వేలాది కుటుంబాలు నేడు అల్లాడుతున్నాయి.

కిర్యుద్ధ శేష కారణముగా విడిపోయిన కుటుంబాలు ఒకరొకరు కలుసుకునే ఏర్పాట్లు చేస్తామంటూ వదువెనిమిది నెలల క్రితం కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్ హమీద్ కాశ్మీర్ సమస్యను చేశారు. కాని కొన్ని సాంకేతిక కారణాలవలన అది ఫలించలేదు అంటూ ఇటూ ప్రజల రాపోలకు స్వేచ్ఛమంజిగ్గిసే భారత్ విరుద్ధశక్తులు పాక్ దుండగులు అవకాశాన్ని సద్వినియోగము చేసుకుంటారని తర్కాన్ విచారించి ఫలితముండదని సరిహద్దుల్లోని అధికారులు ఆత్యంతరం తెలిపారు.

అయితే కాశ్మీర్‌లోకి పాక్ దుండగులు మళ్ళీ ఎన్నడూ ప్రవేశించకుండా చేయటం ఎలాగన్నది ఒక సమస్యే అయింది నేడు. పూర్వం వారు హోతీపీర్, ఉరీ పుంచ్ మార్గాల ద్వారా ప్రవేశించారు అయితే భారత సేనలు వారిని ప్రతిఘటించి తెనుదిప్పి కొట్టడమేగాకుండా ఆ రెండు స్థావాల్ని పశపర్చుకోవటంతో సమస్య పరిష్కరించబడుందని మురిసిపోయాం. కాని తాష్కెంట్ ఒప్పందం కారణముగా ఆ ప్రాంతం నుండి సేనలను ఉపసంహరించుకోవలసివచ్చింది మళ్ళీ సమస్య అన్ని కోణాల నుండి పరిశీలించి సొంత గొంతుతో-సామర్థ్యంతో ప్రధాన మంత్రి కార్యభారాన్ని విజయవంతంగా నిర్వహించవలసిన ఆవశ్యకత వుంది.

రాష్ట్రంలో 153 సహకార వ్యవసాయ క్షేత్రాలు

హైదరాబాద్, మే 20

1966వ సంవత్సరము జనవరి 1వ తేదీ నాటికి రాష్ట్రములో 153 సహకార వ్యవసాయ క్షేత్రాలున్నాయని వీటిలో 78 పైలట్ ప్రాజెక్టు ప్రాంతాలలోనూ, మిగిలినవి నాన్-పైలట్ ప్రాజెక్టు ప్రాంతములో ఉన్నాయని తేలింది.

1964-65వ సంవత్సరములో సహకార వ్యవసాయ క్షేత్రాలకు రూ. 2.70 లక్షలు ఇచ్చారు: 1965-66వ సంవత్సరములో 7.94 లక్షల రూపాయలు ఇచ్చుటకు నిర్ణయించారు.

....

కమ్యూనిస్టుల కార్మిక సంస్థలో వైరుధ్యాలు

బొంబాయి, మే 20

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో అతివాద- మితవాద కమ్యూనిస్టుల మధ్య ఉన్న వైరుధ్యం నేడు బెల్లదైంది.

డాంగే పరామర్శకు సమర్పించిన వార్షిక నివేదికను అతివాదవర్గ నాయకులు శ్రీ వి. రామమూర్తి విమర్శించడముతో ఇది బహిర్గతమైంది. నిన్నటి సమావేశములో డాంగే నివేదికమీద తర్క జరిగిందని అధికార ప్రతినిధి వక్రికా ప్రతినిధులకు వివరిస్తుండగా శ్రీ రామమూర్తి కలుగజేసుకొని సమావేశాలలో పొడగట్టిన అభిప్రాయభేదాలను వివరించారు.

కాశ్మీర్ వివాదము ఉన్నాయుద్ధం జరిగినా, పాకిస్థాన్‌తో భారతదేశము ఎట్టిపరతులు లేకుండా సంప్రదింపులు జరుపుటకు భారతదేశము సిద్ధపడటం, వియత్నాం అమెరికాలు ఎట్టి పరతులూ లేకుండా సంప్రదింపులు జరుపాలని భారతదేశము మాట్లాడుతున్నపుడు, ఎట్టిపరతులూ లేకుండా చైనాతో సంప్రదింపులు జరుపుటకు అత్యంతరముండరాదని తాము కోరినట్లు డాంగే అతివాదవర్గ నాయకులు చెప్పారు.

అర్థికముగా అమెరికాతో ముడివేసుకొన్నది కనుక భారత దేశము అతిజాగ్రత్తతో అడుగులు జరుపవలసివస్తుందని శ్రీ రామమూర్తి చెప్పారు. భారత దేశము పశ్చిమ రాజ్యాలతో సహకరించకతప్పదనీ, ఇట్టి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకముగా ప్రజల ఆందోళన చేయాలన్న విషయాన్ని డాంగే రిపోర్టు వివరించినదని శ్రీ రామమూర్తి చెప్పారు.

బొంబాయి ఎ.ఐ.సి.సి. సందర్భములో విలాస కార్యక్రమాలు

ఏర్పాటుకుసంయుక్తసోషలిస్టుపార్టీ నిరసన

బొంబాయి, మే 20

అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశ సందర్భంలో ఏర్పాటు చేసిన విలాస హోటల్లో విందూ, సముద్రం మీద విహార యాత్రను దేశములోని కరువు పరిస్థితులదృష్ట్యా రద్దు చేయాలని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌కూ సంయుక్త సోషలిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

ఆహార కొరత వల్ల ప్రజలు మండిపడుతున్న సమయంలో విలాస కార్యక్రమాలు ఏర్పరచటం మహాపరాధమని ఈ పార్టీ కార్యదర్శి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

తమ తెలిసిన చానిసట్టి విలాస విందుకు ఇప్పటికే ఎరిమిది వందల మందికి ఆహ్వానాలు పంపినట్లున్నదని కార్యదర్శి వివరించారు.

ఎ.ఐ.సి.సి. సెషనులో కాంగ్రెసు ఎన్నికల సంఘం సభ్యుల ఎన్నిక సంరంభం

బొంబాయి, మే 20

ఎ.ఐ.సి.సి. సభ్యులమంచి కాంగ్రెస్ కార్యనిర్వాహక సమితికి ఐదుగురు సభ్యులను ఎన్నుకోవడం బొంబాయి ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రధానాంశము కాబోతున్నది మే 21న ఎ.ఐ.సి.సి. సమావేశాలు సూర్యోదయమైనాక్షణం దివాలు సాగుతాయి అత్యధిక సంఖ్యలో 684 మంది ప్రతినిధులు ఈసమావేశాలకు హాజరవుతారని భావించబడుతున్నది.

కేంద్ర ఎన్నికల కమిటికి 5 గురు సభ్యులఎన్నికతో పాటు 8 మందిసభ్యులతో కాంగ్రెసు పార్లమెంటరీ కోర్డు ఎన్నికలు కూడా ఎ.ఐ.సి.సి. సెషన్ సందర్భంగానే జరుగుతాయి. ఈరెండు సంఘాలూ కలిసి కాంగ్రెసు ఎన్నికల విధానాన్ని రూపొందించి మానిఫెస్టో నిర్ధారించి అభ్యర్థుల్ని ఎన్నికచేసే వచ్చే సంవత్సరం ఎన్నికల అనంతరం రాజకీయ పరిస్థితిని నిర్వహిస్తాయి

మే 21 ఉదయం కాంగ్రెసుకార్యవర్గం సమావేశమై కేంద్ర పార్లమెంటరీ కోర్డులో శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి మృతివలన ఏర్పడినఖాళీనాని పేనన్ జరుగుతుంది

మే 23 ఉదయం కేంద్ర ఎన్నికల సంఘానికి ఎన్నికలు చేపట్టబడుతాయి బదుస్థానాలకు పోటీకి సంగానే ఉంటుందని తెలుస్తున్నది

కేంద్ర ఎన్నికల కమిటీలో 18 మంది సభ్యులుంటారు (పార్లమెంటరీ కోర్డు సభ్యులు 8 మంది, ఎన్నుకోబడేవారు 5 గురు) ఈ 18 మంది లో మూడవవంతు అయినా ఎ.ఐ.సి.సి. సాధారణసభ్యులనుండే ఎన్నుకోబడాలని వారు కార్యవర్గ సభ్యులు అయి ఉండరాదని ప్రతిపాదించే అధికార తీర్మానం ఆ తరువాత పరిశీలించబడుతుంది

పార్లమెంటరీ కోర్డు సభ్యులు వీరు: శ్రీయుతులు కె కామరాజ్, ఇందిరా గాంధి, మొరార్జీ దేశాయి, వై బి చ్యవన్, ఎస్.కె. పాటిల్, జగజీవన్ రాం, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్.

పెంటుపాడులో కాలేజీ ఏర్పాటు

మంత్రి శ్రీ రాఘవులుకు మూడు లక్షల నిధి సమర్పణ

కాకినాడ, మే 20

పశ్చిమ గోదావరి జిల్లాలో తొలి ప్రభుత్వ కళాశాల వచ్చే విద్యా సంవత్సరం నుండి పెంటపాడులో ప్రారంభించ బడుతుంది కాకినాడ కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ యం. వరసింహారావు ఇందుకుగాను 3 లక్షల రూపాయల నిధిని చెక్కు రూపములో మంత్రి శ్రీ టి. వి. రాఘవులుకు సమర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రమేశన్, ఉన్నతవిద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుల్లెయ్య, సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ టి. రామచంద్రరావు కూడా హాజరైనారు.

ఈ నెలాఖరుకు మరో లక్షరూపాయలు చేరి ప్రభుత్వానికి అందజేయాల్సిందిగా మంత్రి శ్రీ రాఘవులు కాలేజీ కమిటీని కోరారు. కాలేజీ నిధికై లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన ప్రముఖ వ్యాపారస్తుడు శ్రీ ఆర్ డి గోయెంకా పేరిట ఈ కళాశాల ఏర్పాటవుతుందని కూడా మంత్రి అన్నారు

--

విజయనగరంలో అఖిల భారత రైల్వే కమర్షియల్ క్లర్కుల సమావేశం

విజయనగరం, మే 20

త్వరలోనే విజయనగరంలో అఖిల భారత రైల్వే కమర్షియల్ క్లర్కుల సంఘ సభలు జరుగనున్నాయి ఈ సభకు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం చేయడానికి అంగీకరించారు

శ్రీ యమ్ యస్. ప్రకాశం అధ్యక్షతన 30 మంది సభ్యులతో కూడుకొన్న ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పరచారు.

డి. ఎ. పెంపుదలకు మారు జీవితావసర సరకుల సప్లయి

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సంప్రదిస్తూ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌదరి సూచ

న్యూఢిల్లీ, మే 20

ఇంతవరకూ పెంచిన కరువుభత్యం పెరిగిన జీవన వ్యయ ప్రమాణానికి తగినంతగా వున్నదా లేదా అనే విషయాన్ని నిర్ణయించుటకు మే 25 వ తేదీన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వోద్యోగులు సంప్రదింపులు జరుపుతున్నారు.

ఈ సమావేశంలో రాజీ జరుగకపోయిన, ఈ సమస్యను మధ్యవర్తి పరిష్కారానికి వదతే మాదనలున్నాయి.

ఈ సంవత్సరం ఫిబ్రవరిలో కేంద్రం తమ ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచింది ఈ రేట్లు 1965 డిసెంబరునుండి ఇవ్వబడుతున్నాయి అప్పుడు జీవన వ్యయసూచి 165 పాయింట్లు మాత్రమే ఉంది. 1966 వ సంవత్సరం ఏప్రిల్ 28 వ తేదీకి ఇది 178.4 పాయింట్లకు చేరింది.

